రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

తేదీ: జనవరి 13, 2014

# కాంగ్రెస్ పార్టీ ఎందుకంత నిరుత్సాహంగా ఉన్నది

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

గత కొన్ని వారాల్లో నేను రెండు వ్యాఖ్యలు చేసాను, వాటిని మరోసారి ప్రస్తావిస్తున్నాను. వాటిలో మొదటిది, 2014 ఎన్నికలలో సమర్ధవంతంగా పోటీచేసే సంసిద్ధతను కోల్పోయింది, అని. దానంతటది పోటీనుండి వైదొలగు తున్నట్టున్నది. రెండవది, డిసెంబరు 8, 2013 నాడు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన రోజునుండి యు.పి.ఎ. ప్రభుత్వం దాని నత్త నడకనుండి, నిర్జీవ స్థాయికి పరివర్తన చెందింది. ఈ రెండు వ్యాఖ్యలను నేను చేసినప్పటికీ, రాజకీయ అనుభవాన్ని బట్టిచూస్తే కాంగ్రెస్ ఉడిగిన తన బలాన్ని కూడగట్టుకొని పోటీచేసే ప్రయత్నం చేస్తుంది, అనిపిస్తున్నది. మరలా ఊపందుకోవడం అన్నది భారత రాజకీయాల్లో ఒక కీలక అంశం.

కానీ, కాంగ్రెస్ కు ఎదురుదెబ్బ తగిలినపుడు తిరుగు దాడికి పూనుకోవడం అనే ఆసక్తి పూర్తిగా నశించడం ఆశ్చర్యం కలిగిస్తున్నది. ప్రభుత్వంలో సమావేశాలు, ఫైళ్ళను ఆమోదించడం లాంటి సాదారణ దినచర్యలకు, వారం వారం జరిగే క్యాబినెట్ మీటింగులో సాధారణ ప్రక్రియకు మించి ఏమీ జరగక పోవడం, ప్రభుత్వం పూర్తిగా స్థంబించి పోయిందనాదానికి నిదర్శనం. కొందరు మంత్రులు తలపెడుతూ ఉండిన దురహంకార జవాబులు, తీవ్రమైన ట్వీట్లు కూడా ఇప్పుడు కనిపించడంలేదు. నిందకు బాధ్యులు ఎవరు అనే దూషణపర్వం ఇప్పుడు మొదలయ్యింది. కొందరు కేంద్ర మంత్రులు, వారి రహస్య సంభాషణల్లో ప్రధాన మంత్రి కార్యాలయం అవలంభిస్తున్న రాజకీయ రహిత ప్రణాళికలను నిందిస్తుంటే, మరి కొందరు 'ఈ యువకుడు ఎవరు చెప్పిన మాటా వినడు' అనే ధోరణిలో ఉన్నారు.

బీజేపీలో ఉన్న మేము అధికారంలో ఉన్నది 1997, 1998, 1999 సంవత్సరాలలో మాత్రమే. 1989లో ఒక ప్రభుత్వానికి బయట నుండి మద్దతును ఇవ్వడం జరిగింది. మిగిలిన కాలమంతా మేము ప్రతిపక్షంలోనే కొనసాగాము. మా అత్యధమ స్థాయిని మేము 1984 లోక్ సభ ఎన్నికల్లో రెండు స్థానాలు మాత్రమే

గెలిచినప్పుడు చూసాము. అటువంటి ఘోర పరాజయంలో కూడా మేము మా సిద్ధాంతాన్ని వదులుకోలేదు. అయినప్పటికీ మేము పూర్తిగా నిరాశ చెందలేదు. వేనుదిరిగి పోరాడడానికి ఒక్క రోజుకూడా ఆలస్యం చేయలేదు. 2004 లో మేము ఎనికల్లో ఓడిపోయినప్పుడు మేము పోరాడుతూనే ఒడాము, మేము సాధించిన ఫలితాలకు గర్వపడ్డాము. కయునిస్టు పార్టీలు కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పరిమితమయ్యాయి. దేశ వ్యాప్తంగా వారి ప్రభావం పరిమితంగా ఉండినది, అయినప్పటికీ వారి రాజకీయాలను ఒక ఆశయ సాధనకోసం కొనసాగించారు.

అయితే కాంగ్రెస్ వాదులు ఈ రోజు ఇంతగా ఎందుకు నిరాశకు లోనయ్యారు? అదేమైనా వారు చాలా కాలం పదవులో ఉండడంతో, పదవి లేకుండా బ్రతకలేము అనే భయము నుండి వచ్చిందా? ఇదేమైనా దురహంకార ప్రవర్తన, కుంబకోణాలు, సి.బి.ఐ. లాంటి సంస్థల దుర్వినియోగం వలనా? వారు పదవులు కోల్పోతే వారి బాధ్యతలు పెరుగుతాయనే ఆలోచనను కూడా వారు భరించలేకున్నారు. మంత్రుల్లో చాలా మంది మే 2014 తరువాత జీవితం గురించి ప్రణాళికలు సిద్ధం చేసుకొంటున్నారు. వారి ప్రవర్తనలో నిస్పృహలు తేట తెల్లమవుతున్నాయి. యు.పి.ఎ. ప్రభుత్వం గత కొన్ని నెలల్లో చేసిన ఒక నిర్ణయం ఎవరికైనా గుర్తున్నదా? ఏ తప్పిదం జరిగింది అని కాంగ్రెస్ వాదులు అంతర్మదనం చేసుకొనేందుకు సిద్ధంగా ఉన్నారా?

వంశ పారంపర్యంగా కొనసాగే పార్టీల సమస్య ఏమిటంటే, వాటి బలంగానీ, అంతంగానీ ఆ పార్టీ ఆధిపత్యంలో ఉన్న ఆ వంశంలోని ఈ తరంవారి బలంపై ఆధారపడి ఉంటుంది. ఒక పండిత నెహ్రు గానీ లేక ఇందిరా గాంధి గానీ ఆ పార్టీని తమ వ్యక్తిగత బలంపై నడిపించగలిగారు. ఇప్పుడున్న తరానికి ఆ శక్తి లేకపోతే ఆ పార్టీ కుప్పకూలి పోతుంది, ఎందుకంటే ఆ వంశంలోని ఈ తరంవారికి అటువంటి సమ్మోహన శక్తి లేనందున. ఒక నిర్దుష్ట రూపంకలిగి, ఎందరో నాయకులతో కూడిన, సిద్ధాంత పటిమ కలిగిన పార్టీ ఒడుదుడుకులను ఎదుర్కొని నిలబడగలుగు తుంది. అదే వంశ పారంపర్య పార్టీ ఆ వంశంతో ఎదుగుతుంది, ఆ వంశంతోనే అంతమవుతుంది.

✻✻✻✻✻